ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10-04-2024 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తమిళనాడు, మహారాష్ట్రలోని పలు లోక్ సభ ఎన్నికల బహిరంగ సభలలో పాల్గొంటున్నారు. ప్రధానమంత్రి ఈ ఉదయం వెల్లూరు ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్నారు.
2. ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల హోమియో సదస్సును కొత్తదిల్లీలో ప్రారంభించనున్నారు.
3. ఈ రోజు జమ్ము కశ్మీర్ లో ఈద్ ఉల్ ఫితర్, నౌరే పండుగలను జరుపుకుంటున్నారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో ఈ రోజు జైపూర్ లో జరిగే మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ - గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడనున్నాయి.

పి.ఎమ్ వెల్లూరు

భారత్ ఈనాడు ప్రపంచంలోనే ఒక ఉజ్వల శక్తిగా ఆవిర్భవిస్తోందని, ఈ ప్రక్రియలో తమిళనాడుకి ఎంతో కీలకపాత్ర ఉందని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. ఈరోజు వెల్లూరులో ఎన్నికల సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారత్ ను అంతరిక్ష రంగంలో ముందుకు తీసుకుపోవడంలో తమిళనాడు కృషి ఎంతగానో ఉందని, తయారీ రంగంలో కూడా తమిళనాడు శ్రమ కీలకంగా పనిచేస్తోందని అన్నారు. తమిళనాడులో నిర్మిస్తున్న రక్షణ కారిడార్ వల్ల రాష్ట్రం కొత్త విజయాలు సాధిస్తుందని ఆయన అన్నారు. గత పది ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం వికసిత్ భారత్ కు పునాది వేసిందని, 2014కు ముందు మన అర్థ వ్యవస్థ బలహీనంగా ఉందని కేవలం కుంభకోణాలకు సంబంధించిన వార్తలు మాత్రం వచ్చేవని ఆయన అన్నారు. వెల్లూరులో ఎన్ డి ఏ భాగస్వామ్య పార్టీలైన పిఎంకె ధర్మపురి అభ్యర్థి సౌమ్య అంబుమనికి, న్యూ జస్టిస్ పార్టీ అభ్యర్థి ac షణ్ముగంకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్.ఎస్.డి.

ADD PM

నిన్న నరేంద్రమోది చెన్నైలో రోడ్డు షో నిర్వహించారు. దక్షిణ చెన్నై, మధ్య చెన్నై నియోజకవర్గాల అభ్యర్థుల తరఫున ఆయన ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. సెంట్రల్ చెన్నైలో డిఎంకే అభ్యర్థి దయానిధి మారన్ తో బిజెపి అభ్యర్థి వినోజ్ సెల్వం పోటీ పడుతున్నారు. సౌత్ చెన్నై లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. తమిళనాడులో 39 లోక్ సభ స్థానాలకు మొదటి విడతలో ఈ నెల 19వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

ఎన్.ఎస్.డి.

PM - NAGPUR RALLY:

ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నరేంద్ర మోది ఈ సాయంత్రం మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలో రామ్ టెక్ బ్లాక్ లో మహాయుతి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తారు. శివసేన షిండే వర్గం అభ్యర్థి రాజు barve రామ్ టెక్ నియోజకవర్గం నుంచి మొదటిసారిగా పోటీ చేస్తున్నారు. సీనియర్ బిజెపి నాయకుడు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరి నాగపూర్ లోక్సభ స్థానం నుంచి మూడవసారి పోటీలో ఉన్నారు. రామ్ టెక్ లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ తరపున శ్యామ్ బార్వే పోటీ చేస్తూ ఉండగా ప్రకాష్ అంబేద్కర్ నేతృత్వంలోని వంచిత్ బహుజన్ అగాడి పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి తన మద్దతు ప్రకటించింది. రేపు ఉత్తర నాగపూర్ లో బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మొత్తం 26 మంది అభ్యర్థులు నాగపూర్ లోక్సభ నియోజకవర్గంలో పోటీలో ఉండగా రామ్ టెక్ లోక్సభ నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులు తలపడుతున్నారు. తూర్పు విదర్భ ప్రాంతంలో ఐదు లోకసభ నియోజకవర్గాలకు మొదటి విడతలో ఈనెల 19వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఎన్.ఎస్.డి.

PREZ-HOMEOPATHIC SYMPOSIUM:

ఈరోజు ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల హోమియో సదస్సును న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. ఢిల్లీలోని ద్వారకాలో యశోభూమి కన్వెన్షన్ సెంటర్లో ఈ సదస్సు జరుగుతుంది. కేంద్ర హోమియోపతి పరిశోధన సమితి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రెండు రోజుల సదస్సు “పరిశోధనకు సాధికారత కల్పించడం – ప్రావిణ్యం, సమర్థత పెంచడం” అనే ఇతివృత్తంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుంది. సంపూర్ణ ఆరోగ్యం, స్వస్థతను పెంపొందించి, హోమియోపతి పరిశోధనలో

అత్యాధునిక పరిజ్ఞానాలను వినియోగించుకోవడం పై ఈ సదస్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఈ శాస్త్రీయ సదస్సులో ప్రజారోగ్యం మహమ్మారులు, హోమియోపతి ఔషధాల క్రమబద్ధీకరణ, మౌలిక పరిశోధన మొదలైన వాటిపై కూడా దృష్టి సారిస్తారు. ఈ సందర్భంగా అనేక ప్రచురణలను ఆవిష్కరిస్తారు.

ఎన్.ఎస్.డి.

AMITSHAH - BIHAR

బీహార్ లో గయా జిల్లాలో ఈరోజు Guraru బహిరంగ సభలో, బిజెపి సీనియర్ నేత, కేంద్రమంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు. ఔరంగాబాద్ లోక్ సభ నుంచి పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థి సుశీల్ కుమార్ సింగ్ కు మద్దతుగా ఈ సభలో అమిత్ షా పాల్గొంటారు. లోక్ సభ ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత అమిత్ షా బీహార్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం ఇదే మొదటిసారి.

ఎన్.ఎస్.డి.

TN FISHERMEN RELEASE

శ్రీలంక జైళ్ల నుంచి విడుదలైన పందొమ్మిదిమంది భారతీయ జాలర్లు ఈరోజు ఉదయం చెన్నై చేరుకున్నారు. మార్చి 17వ తేదీన రామనాథపురం జిల్లాకు చెందిన 21 మంది జాలర్లు రెండు పడవలలో చేపల వేటకు వెళ్ళారు. వారి బోట్లు అంతర్జాతీయ జలాలలోకి ప్రవేశించాయన్న ఆరోపణపై శ్రీలంక నావికాదళం వారిని అదుపులోకి తీసుకుంది. వారిని జాఫ్నా న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టగా ప్రాదేశిక జలాల హద్దులను మళ్లీ మళ్లీ ఉల్లంఘించారన్న నేరారోపణపై కోర్టు ఒక జాలరికి ఒక సంవత్సరం, మరొకరికి ఆరు నెలలపాటు జైలు శిక్ష విధించింది.

మిగిలిన జాలర్లు ఏడు రోజుల క్రితం భారత హైకమిషన్ అధికారులకు అప్పగించారు. విడుదలైన పందొమ్మిది మంది జాలర్లు చెన్నైకి విమానం ద్వారా చేరుకున్నారు.

**J&K-EID-UL-FITR**

జమ్మూ కాశ్మీర్ లో, ఈద్-ఉల్-ఫితర్ పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. రంజాన్ ఉపవాస మాసం చివరి రోజున, అల్లాహ్ కు ప్రార్థనాలు సమర్పిస్తూ, ఈ పవిత్ర పండుగను జరుపుకుంటారు. కాశ్మీర్ లోయలోని వివిధ ప్రాంతాల్లోని మసీదుల్లో ప్రజలు ప్రార్థనలు చేశారు. కాగా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ప్రజలకు శుభకాంక్షలు తెలియజేశారు. అలాగే రంజాన్ మాసం సోదరభావాన్ని, ఐక్యతను, శాంతిని పెంపొందిస్తుందని అన్నారు. ఈ పండుగ మనల్ని మానవత్వానికి సేవ చేసేలా ప్రోత్సహించాలని, అందరికీ ఆరోగ్యం, ఆనందం, అభ్యున్నతి అందించాలని సిన్హా అన్నారు.

ఎన్.ఎస్.డి.

J&K-NAVREH FESTIVAL

మరో పక్క, కశ్మీరీ పండిట్ల పండుగ అయిన నవరే పండగను కూడా ఈరోజు జమ్ము కశ్మీర్ లో జరుపుకుంటున్నారు. కశ్మీరీ పండిట్ల నూతన సంవత్సరాది అయిన నవరే సందర్భంగా కశ్మీరీ పండితలు శ్రీనగర్ తో సహా వివిధ ప్రదేశాలలోని దేవాలయాలలో పూజలు చేశారు. ప్రధాన కార్యక్రమం శ్రీనగర్ లోని పేచర్ నాగ్ ఆలయంలో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోమ్ మంత్రి Amit Shah Lieutenant Governor Manoj Sinha ఈ సందర్భంగా కశ్మీరీ పండిట్లకు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఎన్.ఎస్.డి.

WHO-HEPATITIS

ప్రపంచ ఆరోగ్య సంస్థ, హెపటైటిస్ మరణాలు పెరుగుతున్నాయని (ప్రపంచ హైపటైటిస్ నివేదిక 2024)లో పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా, హైపటైటిస్ వ్యాధితో రోజుకు 3500 కన్నా ఎక్కువ

మరణాలు సంభవిస్తున్నాయని తెలియజేసింది. రెండవ అతి పెద్ద ఈ అంటు వ్యాధిని అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. క్షయ వ్యాధిలానే హెపటైటిస్ ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద అంటువ్యాధి. కాగా ఏటా 1.3 మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయి. 187 దేశాల నుండి సేకరించిన సరికొత్త డేటా ప్రకారం హెపటైటిస్ వ్యాధి మరణాలు 2019లో 1.1 మిలియన్ల నుండి 2022 సం.లో 1.3 మిలియన్లకు చేరుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు 3500 మరణాలు సంభిస్తున్నాయని, హెపటైటిస్-బి వల్ల 83%, హెపటైటిస్-సి వల్ల 17% మరణాలు చోటు చేసుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. ఈ వ్యాధిని నయం చేయడానికి చాలా ప్రభావవంతమైన చౌకైన జనరిక్ మందులు ఉన్నాయి. అయినా దీర్ఘకాలిక హెపటైటిస్-బితో పోరాడుతున్న వారిలో కేవలం 3% మంది మాత్రమే 2022 చివరికల్లా యాంటీ-వైరల్ ట్రీట్ మెంట్ తీసుకున్నారని నివేదిక తెలియజేసింది. 2/3 వంత హెపటైటిస్ కేసులు భారత్, బంగ్లాదేశ్, చైనా, ఇథియోపియా, నైజీరియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, రష్యా, వియత్నాంలలో ఉన్నాయని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఎన్.ఎస్.డి.

PM - IRELAND PM

ఐర్లండు చరిత్రలోనే అతి చిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా ఎన్నికైన సైమన్ హారిస్ ను ప్రధానమంత్రి నరేంద్రమోది అభినందించారు. భారత్, ఐర్లాండుల మధ్య చారిత్రక సంబంధాలు, ప్రజాస్వామ్యం అనే ఉమ్మడి విలువల పట్ల తనకు ఎనలేని గౌరవం ఉందని నరేంద్రమోది సామాజిక మాధ్యమం ద్వారా తెలిపారు. భారత్ – ఐర్లాండు ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపర్చడానికై తామిరువురూ కలసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు.

ఎన్.ఎస్.డి.

ACCIDENT

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని దుర్గ్ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని

సామాజిక మాధ్యమం వేదికగా ఆకాంక్షించారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని స్థానిక ప్రభుత్వం అందిస్తుందని ప్రధానమంత్రి తెలిపారు

ఎన్.ఎస్.డి.

సౌత్ కొరియా ఎలక్షన్స్

దక్షిణ కొరియాలో కొత్త పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. 300 సభ్యులు గల ఈ పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో  దాదాపు 44 మిలియన్ ప్రజలు ఓటు చేస్తారు. ఈ రోజు జరిగే ఎన్నికలు దేశ అధ్యక్ష పదవిలో యూన్ సుక్ యోల్ కొనసాగాలా లేదా అనే విషయాన్ని నిర్ధారిస్తాయి. 2022లో యోల్ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండేళ్లకు ఈ ఎన్నికలు జరుగుతున్నాయి.

ఎన్.ఎస్.డి.

FUR. REV. NT. IPL CRICKET:

ఐపీఎల్ క్రికెట్ పోటీలో చండీగఢ్లో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు పంజాబ్ కింగ్స్ ను రెండు పరుగుల తేడాతో ఓడించింది మహారాజా యాదవేంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్లో 183 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో పంజాబ్ కింగ్స్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 180 పరుగులు మాత్రమే చేయగలిగింది ఈరోజు జైపూర్ లో జరిగే మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది.

ఎన్.ఎస్.డి.

**PM - VELLORE RALLY**

Prime Minister and senior BJP leader Narendra Modi has said that India is emerging as a power in the world today and Tamil Nadu has played a big role in this. Addressing a rally at Vellore today, Mr Modi said Tamil Nadu has made a huge contribution in taking India forward in the space sector. Prime Minister said, Tamil Nadu's hard work has played a vital role in taking India forward in manufacturing. Mr Modi said that the Defence Corridor being built in Tamil Nadu will take this state to new heights. He said, in the last 10 years, NDA has prepared the foundation for developed Bharat. Prime Minister said, before 2014, our economy was weak and only scam-related

news used to be there. Mr Modi was addressing a public meeting in Vellore to support two NDA partners--Pattali Makkal Kachi's Dharmapuri candidate Soumya Anbumani as well as the New Justice Party's Vellore candidate AC Shanmugam, who is contesting on the BJP symbol. Prime Minister said Congress gave Katchatheevu island to Srilanka, which harmed the cause of Tamil Nadu fishermen. He said, several fishermen have been arrested in the last few years and NDA government is continuously working to bring them back.

**PM - NAGPUR RALLY**

Prime Minister and senior BJP leader Narendra Modi will hold a public meeting at Kanhan in Ramtek block of Nagpur district in Maharashtra this evening and campaigning for Mahayuti candidates. Shiv Sena Shinde group candidate Raju Parve is contesting from Ramtek Lok Sabha constituency for the first time, while senior BJP leader and Union Minister Nitin Gadkari is contesting from Nagpur Lok Sabha seat for the third time.

Shyam Barve is the candidate of Congress in Ramtek Lok Sabha constituency and the Vanchit Bahujan Aghadi led by Prakash Ambedkar has announced its support for the Congress candidate in Ramtek.

Similarly, West Nagpur MLA Vikas Thackeray is contesting against Nitin Gadkari in Nagpur and Vanchit Bahujan Aghadi has also announced its support to him.

Meanwhile, Bahujan Samaj Party chief Mayawati will address a public meeting on April 11 at Indora in North Nagpur. Bahujan Samaj Party has nominated Yogesh Lanjewar from Nagpur and Sandeep Meshram from Ramtek.

A total of 26 candidates are in the fray for Nagpur Lok Sabha constituency and a total of 28 candidates are going to contest in Ramtek Lok Sabha constituency. The five Lok Sabha constituencies of East Vidarbha will go to polls on 19th of this month in the first phase.

**PREZ-HOMEOPATHIC SYMPOSIUM**

President Droupadi Murmu will inaugurate a two-day Homeopathic Symposium on World Homeopathy Day today at Yashobhoomi Convention Centre Dwarka, New Delhi. The symposium to be organized by the Central Council for Research in Homoeopathy (CCRH) under the aegis of Ministry of Ayush is based on the theme of 'Empowering Research, Enhancing Proficiency.' The event aims to promote holistic health and wellness and head towards utilization of advanced techniques for homoeopathy research. The Scientific Convention will also include sessions on Translational Research, Epidemic and Public health, Homoeopathic Drug Standardisation and Basic Research among others. Several publications will also be released during the event.

Ministry of Ayush, Secretary, Vaidya Rajesh Kotecha, Director General of CCHR, Dr. Subhash Kaushik, National Commission for Homoeopathy, Chairman, Dr. Anil Khurana and the Padma Awardees in Homoeopathy are also slated to attend the symposium.

**J&K-EID-UL-FITR**

In Jammu and Kashmir, Eid ul Fitr is being observed today with religious fervour and gaiety.

The auspicious festival marks the culmination of the fasting month of holy Ramazan by offering the thanksgiving prayers to Almighty God. People are seen offering prayers at various Masjids this morning across the Kashmir Valley.

Meanwhile, Lieutenant Governor Manoj Sinha has greeted the people on the occasion of Eid ul Fitr. He said the auspicious occasion marks the culmination of the pious month of Ramzan and symbolizes brotherhood, unity, compassion, harmony and the spirit of sharing.

Mr Sinha hoped that the festival inspires us to dedicate ourselves to the service of humanity and bring good health, happiness and prosperity in the lives of everyone.

**WHO-HEPATITIS**

According to the World Health Organization (WHO) 2024 Global Hepatitis Report, the number of lives lost due to viral hepatitis is increasing. More than 3,500 people die from hepatitis viruses every day and the global toll is rising, the World Health Organization has warned, calling for swift action to fight the second-largest infectious killer.

The disease is the second leading infectious cause of death globally with 1.3 million deaths per year, which is same as tuberculosis. New data from 187 countries showed that the number of deaths from viral hepatitis rose to 1.3 million in 2022 from 1.1 million in 2019. The report said that there are 3,500 deaths per day worldwide from hepatitis infections including 83 percent from hepatitis B, 17 percent from hepatitis C.

There are effective and cheap generic drugs which can treat these viruses. Yet only three percent of those with chronic hep B received antiviral treatment by the end of 2022, the report said.

According to the report, Two thirds of all hepatitis cases are in Bangladesh, China, Ethiopia, India, Indonesia, Nigeria, Pakistan, the Philippines, Russia and Vietnam.

**PM - IRELAND PM**

Prime Minister Narendra Modi has congratulated Simon Harris on becoming the youngest ever Prime Minister of Ireland. Mr Modi said in a social media post that he highly values India's historical ties with Ireland based on shared belief in democratic values. He added that he is looking forward to working together to further strengthen India- Ireland bilateral partnership.

## AMIT SHAH - BIHAR

In Bihar, senior BJP leader and Union Home Minister Amit Shah will hold a public meeting in Guraru in Gaya district today.  He is scheduled to address the public meeting this afternoon in support of BJP nominee Sushil Kumar Singh, who is contesting from Aurangabad parliamentary constituency.

This will be the first election meeting of senior BJP leader in Bihar after the announcement of Lok Sabha elections.